హోటల్ మేనేజ్‌మెంట్ రీవాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 7: ఓయూ పరిధిలోని హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులైన బీహెచ్ఎంసీటీ, బీసీటీసీఏ కోర్సుల సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. కోర్సుల పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడువారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి ఈనెల 14లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 16వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈనెల 14లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

పెన్షన్ అమలులో సమస్యలు పరిష్కరించాలి

చిక్కడపల్లి, అక్టోబర్ 7: పీఎఫ్ హయ్యర్ పెన్షన్ అమలులో సమస్యలు పరిష్కరించాలని డిమండ్ చేస్తూ టీఎస్ఆర్టీసీ స్టాఫ్, వర్కర్స్ ఫెడరేషన్, ఏపీఎస్ ఆర్టీసీ స్టాఫ్, వర్కర్స్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఇందిరా పార్క వద్ద ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జాతీయ కార్యదర్శి కురుమలయన్ మాట్లాడుతూ రెండు ఆర్టీసీ సంస్థలకు ఒకే పీఎఫ్ కోడ్‌తో పనిచేస్తున్నాయని తెలిపారు. హయ్యర్ పెన్షన్‌పై సుప్రీం కోర్టు తీర్పు అమలు చేయడంలో వస్తున్న 17 సమస్యలు పరిస్కారించాలని అన్నారు. ఈ సమస్యలు పరిష్కరించాలని అనంతరం రీజినల్ ప్రొవిడెంట్ ఫండ్ కమిషనర్ శివకుమార్‌కు వినతి పత్రం ఇచ్చారు. పెన్షన్ పే ఆర్డర్‌లో ఆలస్యాన్ని నివారించి సత్వరమే హయ్యర్ పెన్షన్‌ను చెల్లిస్తామని ఆయన హామీ ఇచ్చారని కరుమలయన్ తెలిపారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్, నాయకులు వీఎస్ రావు, వీరాంజనేయులు, రవీందర్‌రెడ్డి తదితరలు పాల్గొన్నారు

బొల్లారం: న్యూబోయిన్‌పల్లిలో లలితా త్రిపురసుందరీదేవి అవతారంలో అమ్మవారు

బన్సీలాల్‌పేట్: పద్మారావునగర్‌లోని పోల్‌బాల్ హనుమాన్ ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని, పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని

జైమాది అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీనగర్ మండపంలో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జయసింహ

మోండా డివిజన్ కుమ్మరిగూడలోని రాజరాజేశ్వరి దేవి ఆలయంలో మహాలక్ష్మి అలంకరణలో అమ్మవారు – మారేడ్‌పల్లి



సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారు భవానీదేవి రూపంలో దర్శనం ఇచ్చారు. ఈవో గుత్తా మనోహర్‌రెడ్డి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. – బేగంపేట్

భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు

సికింద్రాబాద్, అక్టోబర్ 7: బంగారు మైసమ్మ ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రకటించారు. దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆయన సీతాఫల్‌మండి డివిజన్ మధురానగర్ కాలనీలోని బంగారు మైసమ్మ ఆలయంలో పూజలు చేశారు. లలితాదేవి అలంకారంలోని అమ్మవారిని దర్శించుకున్నారు. పూజల అనంతరం ఆలయ చైర్మన్ గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ ప్రసాదం అందజేసి పూలమాల, శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిధుల కోసం పడుతున్న ఇబ్బందులకు స్వస్తి పలకాలని కోరారు. డిపాజిట్ కోసం తనవంతు ఒక లక్షను ఆలయ చైర్మన్‌కు అందజేశారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు ఢిల్లీ బాల్‌రెడ్డి, కార్పొరేటర్ హేమ, సభ్యులు ధన్‌శేఖర్, ప్రకాశ్, ప్రమోద్, నాయకులు బాలరాజ్‌యాదవ్, శైలేందర్, బాబూరావు, ఏసూరి మహేశ్, శ్రీకాంత్‌రెడ్డి, డీఎస్ఎస్‌రెడ్డి, గుర్రం మాధవి, లక్ష్మి ఉన్నారు.

లలితాదేవిగా దర్శన

చిక్కడపల్లి,అక్టోబర్7 లోయర్ ట్యాంక్ బండ్ కనకాల కట్టమైసమ్మ ఆలయంలో అన్నపూర్ణ దేవిగా అలంకరణలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. అర్చకుడు సాత్విక్‌శర్మ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, చైర్మన్ జి.గౌతమ్‌కుమార్‌పటేల్, కార్యనిర్వాహణాధికారి కె.సాంబశివరావు కార్యక్రమాలు పర్యవేక్షించారు. గాంధీనగర్‌లో జైమాది అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంల్లో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ, శ్రీదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కవాడిగూడలో..

ముషీరాబాద్: బోలక్‌పూర్ డివిజన్ కవాడిగూడ శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న వేడుకల్లో సౌత్ జోన్ అడిషనల్ డీసీపీ ఆనంద్, బీఆర్ఎస్ గ్రేటర్ నేత ఎంఎన్ శ్రీనివాసరావు పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గాంధీనగర్ ఇన్‌స్పెక్టర్ డి.రాజు, బీఆర్ఎస్ నాయకులు పరకాల రజనీకాంత్‌గౌడ్, ఆర్.మోజస్, శ్రీనివాస్, టింకు, వేణుయాదవ్, రాజు పాల్గొన్నారు.

– బేగంపేట్: బేగంపేట్ ప్రకాశ్‌నగర్‌లోని భూలక్ష్మి ఆలయంలో శ్రీనివాస కల్యాణం స్వర్ణగిరి దేవస్థానం నుంచి ప్రధాన అర్చకులు శ్రీమాన్ దిట్టకవి శ్రవణ్‌స్వామి ఘనంగా నిర్వహించారు. ఆలయ దాత విశాల్ సుదం అధ్వర్యంలో నిర్వహించిన కల్యాణ మహోత్సవానికి భక్తులు తరలివచ్చారు.

–బొల్లారం:కంటోన్మెంట్ 1వ వార్డు న్యూ బోయిన్‌పల్లిలోని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు టింకుగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో అమ్మవారు లలితాత్రిపురసందరీదేవి అవతారంలో దర్శనమిచ్చారు.

మేడిబావి పోచమ్మ, ముత్యాలమ్మ ఆలయంలో అన్నదానం ప్రారంభిస్తున్న ఆలయ ఫౌండర్ చైర్మన్ పరికిబండ కళాప్రకాశ్

230 కేజీల స్వీట్స్‌తో బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారు

బోలక్‌పూర్ డివిజన్ కవాడిగూడలో..

మహోత్సవంలో పాల్గొన్న నిర్వాహకులు, ఆలయ పూజారులు

చిక్కడపల్లి బాపూనగర్‌లో అమ్మవారిని దర్శించుకుంటున్న మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి

బాగ్‌లింగంపల్లిలో అమ్మవారి దర్శించుకుంటున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నగేశ్ ముదిరాజ్

బౌద్ధనగర్ డివిజన్ సంజయ్‌గాంధీనగర్‌లో జై భవానీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని ఉత్సవాల్లో ఐదోరోజు మహాచండీదేవి అలంకరణలో పూజలు నిర్వహించారు. – ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 7

9న మెగా బతుకమ్మ వేడుకలు

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి

అమీర్‌పేట్, అక్టోబర్ 7: దసరా పండుగను పురస్కరించుకొని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రతి యేటా నిర్వహించే మెగా బతుకమ్మ వేడుకలను ఈనెల 9న బల్కంపేటలో ఆలయ షెడ్డులో నిర్వస్తామని అమీర్‌పేట్ మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి పేర్కొన్నారు. సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ తోడ్పాటుతో నిర్వహిస్తున్న వేడుకల వివరాలను డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎం.హనుమంతరావుతో కలిసి సోమవారం వెల్లడించారు. 9న సాయంత్రం వేడుకలకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంప్రదాయ పద్ధతుల్లో బతుకమ్మలను తీర్చిదిద్దిన మొదటి ముగ్గురిని ఎంపిక చేసి వారికి చీరలు కానుకలుగా అందజేస్తామని, ప్రతి మహిళకు కన్సోలేషన్ బహుమతులు ఉంటాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అశోక్‌యాదవ్, కూతురు నర్సింహ, కట్టా బలరాం, బాసా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సగరులను బీసీ-ఏలో చేర్చాలి

సగరులను బీసీ–ఏలోకి మార్చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ సగర సంఘం రాష్ట్ర స్థాయి సగర విద్యార్థుల ప్రతిభ పురస్కారాల ప్రదానోత్సవం సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. అధ్యక్షుడు శేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ రాజయ్య, రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్‌రావు హాజరై ప్రతిభ పురస్కారాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు హరికిషన్, మారుతిసాగర్, సత్యం, కుమారస్వామి, శ్రవంతి తదితరులు పాల్గొన్నారు. – చిక్కడపల్లి, అక్టోబర్ 7

తెలుగు గజల్ వ్యాప్తికి చేసిన కృషికి గుర్తింపుగా విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ వార్షిక వేడుకల్లో ఎస్ఆర్‌నగర్‌లోని శ్రీమాతా సేవా సమితి వ్యవస్థాపకురాలు డాక్టర్ కుసుమ విజయకు ఫౌండేషన్ వారు వీజీఎఫ్ అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. వీజీఎఫ్ అధ్యక్షురాలు విజయలక్ష్మి పండిట్, కార్యదర్శి కళారత్న డాక్టర్ బిక్కి కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె అవార్డును అందుకున్నారు. – అమీర్‌పేట్

కంటోన్మెంట్ డైమండ్ పాయిట్‌లోని టింట్ అండ్ ఆరెంజ్ కారు సొల్యూషన్స్ స్టూడియోను సోమవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్వాహకులు మాధవరావు, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు పాండుయాదవ్, మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. – బొల్లారం, అక్టోబర్ 7

లా కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 7: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ లా కోర్సుల పరీక్ష తేదీలు ఖరారు అయినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. మూడేళ్ల ఎల్ఎల్‌బీ, మూడేళ్ల ఎల్ఎల్‌బీ ఆనర్స్, ఐదేళ్ల బీఏ ఎల్ఎల్‌బీ, ఐదేళ్ల బీకామ్ ఎల్ఎల్‌బీ, ఐదేళ్ల బీబీఏ ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం కోర్సుల రెండో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 2వ తేదీ నుంచి నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడి ఎన్నిక

అనిల్‌కుమార్

సికింద్రాబాద్, అక్టోబర్ 7: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సీతాఫల్‌మండి డివిజన్‌కు చెందిన మల్లూరి అనిల్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాలను ఆయనకు సోమవారం మౌలాలిలోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో వైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ చేతుల మీదుగా అందుకున్నారు. ఫోరం అభివృద్ధికి తన సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా అనిల్‌కుమార్ తెలిపారు.

న్యూ క్లబ్ మేనేజ్‌మెంట్ కమిటీ ఏక పక్ష నిర్ణయాలు సరికాదు

మాట్లాడుతున్న మోడెం రమేశ్

మారేడ్‌పల్లి, అక్టోబర్ 7: వెస్ట్ మారేడ్‌పల్లి న్యూక్లబ్ ప్రెసిడెంట్, ట్రెజరర్ ఏకపక్ష నిర్ణయాల వల్ల క్లబ్‌కు తీవ్ర నష్టం కలిగిందని, రానున్న జనరల్ బాడీ సమావేశంలో సభ్యులందరూ హాజరై ఈ అంశంపై చర్చించాల్సిన అవసరం ఉందని క్లబ్ సభ్యుడు మోడెం రమేశ్ తెలిపారు. సోమవారం మారేడ్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2017 నుంచి ఇప్పటి వరకు ఇన్‌కామ్ టాక్స్ విభాగానికి న్యూక్లబ్ రూ.2 కోట్ల 30లక్షల బకాయి ఉన్నట్టు తెలిపారు. ఇన్‌కామ్ టాక్స్ అధికారులు నోటీసులు జారీ చేయడంతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించకుండానే రూ.41లక్షలు చెల్లించడం సరైంది కాదని అన్నారు. అదేవిధంగా మేనేజ్‌మెంట్ కమిటీకి అనుకూలంగా ఉన్న 44 మందికి సభ్యత్వం ఇచ్చి స్మార్ట్ కార్డులను జారీ చేయడంపై అభ్యతరం తెలిపారు.

కాంగ్రెస్ సికింద్రాబాద్ చైర్మన్‌గా గంటారాజుసాగర్ నియామకం

అడ్డగుట్ట, అక్టోబర్ 7: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అఖిల భారత అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల కాంగ్రెస్ సికింద్రాబాద్ చైర్మన్‌గా అడ్డగుట్ట డివిజన్‌కు చెందిన గంటారాజుసాగర్ నియమితులయ్యారు. నియామకపత్రాన్ని తెలంగాణ రాష్ట్ర చైర్మన్ కౌసీల్ సమీర్ చేతులమీదుగా సోమవారం ఆయన అందుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వైస్ చైర్మన్ వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, నాయకులు కృష్ణారావు, నవీన్‌కుమార్, సాయిచందర్, ప్రభుదేవ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో జాప్యం వద్దు

సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బోయిగూడలో డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 7: అభివృద్ధి పనుల్లో జాప్యాన్ని నివారించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగనీయొద్దని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం బోయిగూడలోని గొల్లకొమరయ్యకాలనీ కమ్యూనిటీ హాల్ ఎదురుగా ఇటీవల చేపట్టిన మురుగు నీటి కాలువ నిర్మాణం, డ్రైనేజీ పైప్‌లైన్ ఏర్పాటు పనులను ఆయన కార్పొరేటర్ కె.హేమలతతో కలిసి పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ గతంలో బోయిగూడలో వైట్‌టాపింగ్ రోడ్డు వేశామని అన్నారు. అయినప్పటికీ కొన్నిచోట్ల డ్రైనేజీ రోడ్డుపైకి వస్తున్నదని ప్రజలు ఫిర్యాదు చేశారని అన్నారు. శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించానని తెలిపారు. అనంతరం అక్కడి నుంచి జైనగర్‌కాలనీ మైదానంలో నిర్మాణం జరుగుతున్న కమ్యూనిటీ హాల్ వద్దకు వెళ్లారు. అసంపూర్తిగా ఉన్న నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, న్యాయపరంగా ఉన్న అడ్డంకులను గుర్తించి పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆయన డీసీ సమ్మయ్యకు సూచించారు. జలమండలి జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్, అధికారులు, బన్సీలాల్‌పేట్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేశన్‌రాజు, నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత

బేగంపేట్, అక్టోబర్ 7: సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం సనత్‌నగర్‌లోని జెక్‌కాలనీ రెసిడెంట్స్ వేల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు వెస్ట్ మారేడ్‌పల్లిలోని తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి సమస్యలను విన్నవించారు. తలసాని మాట్లాడుతూ కాలనీలో అనేక అభివృద్ధి పనులు చేపట్టి సమస్యలను పరిష్కరించిన విషయాన్ని గుర్తుచేశారు. తమ కాలనీలో రోడ్ల అభివృద్ధి, మరమ్మతులు, సబ్‌స్టేషన్ నుంచి మెయిన్ రోడ్డు వరకు డివైడర్లు నిర్మించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందించారు. రోడ్డు నంబర్ 3, 4లలో రోడ్ల నిర్మాణం కోసం అసెంబ్లీ ఎన్నికలకు ముందు రూ.86 లక్షలు మంజూరైనా పనులు చేపట్టలేదని తెలిపారు. అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

–దాసారం బస్తీలో రావణ దహనం యథావిధిగా నిర్వహిస్తారని ఎమ్మెల్యే తలసాని స్పష్టం చేశారు. బస్తీవాసులు సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని కార్యాలయంలో ఎమ్మెల్యేను కలువగా, పైవిషయం తెలిపారు. ప్రశాంత వాతావరణంలో కార్యక్రమం జరుగుతుందని హామీ ఇచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్దఎత్తున వస్తున్నందున్న భారీ బందోబస్త్ ఏర్పాటు చేయాలని పోలీసులను కోరారు.

పాలస్తీనాపై ఇజ్రాయెల్ అమానుష దాడి

నిరసన కార్యక్రమంలో వామపక్ష నాయకులు

చిక్కడపల్లి,అక్టోబర్7 అమెరికా అండతోనే పాలస్తీనాపై ఇజ్రాయెల్ అమానుష దాడికి పాల్పడతున్నదని వామపక్ష నాయకులు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ దుశ్చర్యలు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఇజ్రాయెల్ సాగిస్తున్న దారుణ హత్యాకాండకు ఏడాది పూర్తియిన సందర్భంగా సోమవారం ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డీజీ నరసింహారావు మాట్లాడుతూ అమెరికా అండంతో ఇజ్రాయెల్ చేస్తున్న దుర్మార్గాలు ప్రపంచ మానవాళికి వినాశనంగా మారిందన్నారు. దాడులను ఆపాలంటూ ఐరాస తీర్మానం చేసినా ఇజ్రాయెల్ పట్టించుకోవడం లేదన్నారు. అయుధాలను అమ్ముకునేందుకు అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచ దేశాల మధ్య యుద్ధాన్ని ప్రేరేపిస్తున్నదని విమర్శించారు. దాడులపై భారత ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వీఎస్ బోస్ మాట్లాడుతూ ఇజ్రాయెల్ దుర్మార్గాలకు వ్యతిరేకంగా విశాల ఉద్యమాన్ని నిర్మిస్తామన్నారు. దాడులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. సీపీఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన నిరసనలో సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ కార్యదర్శి ఎస్.వెంకటేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యుడు జేవీ చలపతిరావు, వామపక్ష నేతలు వి.సంధ్య, స్వరూప, రమేశ్‌రాజా, మురారి, జానికి రాములు, భాస్కర్‌రాజు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబురాలు

చిక్కడపల్లి : ఆమ్ ఆద్మీ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు.

అడ్డగుట్ట :ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ వేడుకల్లో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ సిబ్బంది తదితరులు

మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆకట్టుకునే పూలతో పేర్చిన బతుకమ్మతో ఓ మహిళ

సంఘం అభివృద్ధికి కృషి

చిక్కడపల్లి, అక్టోబర్ 7 : చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం ఏగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సోమావరం సంఘం కార్యాయంలో నూతన అధ్యక్షుడి చేపూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పల్లెర్ల రమేశ్, కోశాధికారిగా రవీందర్ తదితరులు ప్రమాన స్వీకారం చేశారు. వారు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని అన్నారు. సంఘం ఆధ్వర్యంలో కొనసాగతున్న సామాజిక సేవా కార్యక్రమాలను మరింత పెంచుతామని తెలిపారు. మాజీ అధ్యక్షుడు సింగారపు రమేశ్‌గుప్తా ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. FAMILY COURT JUDGE, INTEGRATED FAMILY COURT COMPLEX, KALPATHARU BUILDING AT HYDERABAD
O.P. No. 1120 OF 2023
BETWEEN:
Smt. B. Annapurna ...Petitioner
AND
B. Jagan ...Respondent
To
B. Jagan, S/o Buchaiah, Aged about 55 years, Occ: Business, R/o. 1-1-343-12, Gaganmahal, Domalguda, Hyderabad-29, Ph: 9676920754. **(Respondent)**
Please take notice that the plainitiff herein filed the above petition for Divorce under cruelty and desertion. You are hereby summoned to appear before Hon'ble Court. The above said case is posted to 17-10-2024 at 10.30 am. Either in person or through an Advocate, failing which the matter will be decided as per law, hence this notice.
(BY Order of the Court)
M/S Ch Shiva Krishna, Advocate
Chamber no.11, Nomula Chamber, Seethaphalmandi, Secunderabad-61,
Counsel for the plaintiff.
Hyderabad, Dt: 30-08-2024.